పత్రికా ప్రకటన

# మంత్రుల బృంధం, ఉద్యోగ సంఘాల చర్చలు సఫలం

- ఆదివారం అర్థరాత్రి నుండి చేయతలపెట్టిన సమ్మె విరమణ
- ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెల్పిన పలు సంఘాల ప్రతినిధులు

అమరావతి, ఫిబ్రవరి 5: నూతన పిఆర్సి అమల్లో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికై మంత్రుల బృంధం, పిఆర్సి సాధన సమితి సభ్యుల మధ్య గత రెండు రోజుల నుండి జరుగుచున్న చర్చలు సఫలం అయ్యాయి.ఈ నేపథ్యంలో ఆదివారం అర్థరాత్రి నుండి ఉద్యోగ సంఘాలు చేయతలపెట్టిన సమ్మెను విరమిస్తున్నట్లు పిఆర్సి సాధన సమితి ప్రతినిధులు బండి శ్రీనివాసరావు , కె ఆర్ సూర్యనారాయణ, కె వెంకటరామి రెడ్డి మరియు బొప్పరాజు వెంకటేశ్వర్లు మీడియా సమావేశంలో వెల్లడించారు. శనివారం అమరావతి సచివాలయం 2వ బ్లాకులో మంత్రుల బృందం, పిఆర్సి సాధన కమిటీ సభ్యుల సుదీర్ఘ చర్చల అనంతరం సంయుక్తంగా మీడియా సమావేశంలో మాట్లాడారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రజావ్యవహారాల సలహాదారులు సజ్జల రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ పిఆర్సి అమలు విషయంలో కొన్ని అంశాలపై ఉద్యోగులు వ్యక్తపర్చిన అసంతృప్తిని గుర్తించి న ప్రభుత్వం వారి పరిష్కారానికై వెంటనే మంత్రుల బృంధాన్ని నియమించిందన్నారు. గత రెండు రోజుల నుండి పిఆర్సి సాధన సమితి సభ్యులతో మంత్రుల బృంధం లోతుగా, సుదీర్ఘంగా జరిపిన చర్యలు సఫలం అయ్యాయన్నారు.

ఉద్యోగుల డిమాండ్లలో ప్రధానమైన వాటిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది పరిష్కరించిందని ఆయన తెలిపారు. ఉద్యోగుల డిమాండ్లలో ప్రభుత్వం పరిష్కరించిన ప్రధాన అంశాలను ఆయన వివరిస్తూ ఈ చర్యలకు అనుగుణంగా ప్రభుత్వం జి.ఓ.లను జారీచేసిన తదుపరి పి.ఆర్.సి. నివేదికను ఉద్యోగ సంఘాలకు అందుబాటులో ఉంచుతామన్నారు. గతంలో ప్రకటించిన విధంగా 23 శాతం ఫిట్ మ్మెంట్ నే కొనిసాగిస్తున్నామన్నారు. హెచ్.ఆర్.ఏ. విషయంలో కొన్ని మార్పులు చేశామని జనాభా ప్రాతిపధిక నాలుగు స్లాబ్ లను నిర్ణయించడం జరిగిందన్నారు. 50 వేలు జనాభా లోపు గల ప్రాంతాల్లో 10 శాతం, 50 వేల నుండి 2 లక్షల మధ్య జనాభాగల ప్రాంతాల్లో 12 శాతం, 2 లక్షల నుండి 50 లక్షల మధ్య జనాభాగల ప్రాంతాల్లో 16 శాతం మరియు 50 లక్షలకు పైబడి జనాభాగల ప్రాంతాల్లో 24 శాతం గా హెచ్.ఆర్.ఏ.రేట్లను నిర్ణయించడం జరిగిందన్నారు. అయితే హెచ్.ఆర్.ఏ. సీలింగ్ ను వరుసగా రూ.11 వేలు, రూ.13 వేలు, రూ.17 వేలు మరియు రూ.25 వేలుగా నిర్ణయించడం జరిగిందని ఆయన వివరించారు. రివైజ్డు హెచ్.ఆర్.ఏ.ను ఈ ఏడాది జనవరి నుండే అమల్లోకి వస్తాయని తెలిపారు. సెక్రటేరియట్, హెచ్.ఓ.డి.ల్లో పనిచేసే ఉద్యోగులకు 24 శాతం హెచ్.ఆర్.ఏ.ను ఈ ఏడాది జూలై మాసం వరకు అనుమతిస్తామని, అనంతరం 2024 జూన్ వరకూ అదే సౌకర్యాన్ని కొనసాగించేందుకు ప్రత్యేక జి.ఓ. జారీచేస్తామని తెలిపారు. పెన్షనర్లకు అదనంగా ఇచ్చే పెన్షన్ క్వాంటమ్ ను 70-74 మధ్యవయస్సువారికి 7 శాతం గా మరియు 75-79 మధ్య వయస్సు వారికి 12 శాతంగా నిర్ణయించడం జరిగిందన్నారు. పెంచిన గ్రాట్యుయిటీని ఈ ఏడాది జనవరి నుండి అమలుచేస్తామని,

2019 జులై నుండి 2020 మార్చి మధ్య కాలంలో తొమ్మిది మాసాలకు సంబందించి ఐ.ఆర్. వ్యత్యాసాన్ని రికవరీ చేయబోమని ఆయన స్పష్టంచేశారు. సెంట్రల్ పి.ఆర్.సి.కి బదులుగా రాష్ట్ర పి.ఆర్.సి.నే ఐదేళ్లకు ఒక సారి అమలు చేస్తామన్నారు. చనిపోయిన ఉద్యోగులు, పెన్షనర్ల అంత్యక్రియలకు గాను ప్రభుత్వం ఇచ్చే అంత్యక్రియల చార్జీలను రూ.25 వేలు గా నిర్ణయించినట్లు తెలిపారు. ఇప్పటి వరకూ కొనసాగుతున్న సి.సి.ఏ. రేట్లే కొనసాగుతాయన్నారు. సి.పి.ఎస్. అంశంపై రోడ్ మ్యాప్ ను ఈ ఏడాది మార్చిలోపు రాపొందిస్తామన్నారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల సేవల ఈ ఏడాది జున్ 30 కి కన్ఫర్మ్ చేస్తామని, అప్పటి నుండే స్కేల్స్ అమల్లోకి వస్తాయన్నారు.

పిఆర్సి సాధన సమితి ప్రతినిధులు బండి శ్రీనివాసరావు , కె ఆర్ సూర్యనారాయణ, కె వెంకటరామి రెడ్డి మరియు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తమ డిమాండ్ల పై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అత్యల్ప సమయంలో పరిష్కరించినందుకు ప్రభుత్వానికి ప్రత్యేకించి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆదివారం నాడు పిఆర్సి సాధన సమితి సభ్యులు అంతా ముఖ్యమంత్రిని స్వయంగా కలిసి ధన్యవాదములు తెలిపుతామన్నారు. ఈ నెల 3 న ప్రభుత్వ ఉద్యోగులు నిర్వహించిన “చలో విజయవాడ” కార్యక్రమంలో ఉద్యోగులు ఎవరన్నా ఆవేశంలో ముఖ్యమంత్రిని విమర్శించి ఉంటే కుటుంబ పెద్దగా వారిని క్షమించాలని మీడియా ముఖంగా పిఆర్సి సాధన సమితి సభ్యులు ముఖ్యమంత్రికి విజ్ఞప్తిచేశారు.

రాష్ట్ర మంత్రులు బొత్స సత్యనారాయణ, బుగ్గన రాజేంద్రనాద్, పేర్ని వెంకట్రామయ్య (నాని), రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ఉద్యోగుల సంక్షేమం) పి.చంద్రశేఖర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ సమీర్ శర్మ, ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి (హెచ్ఆర్) శశిభూషణ్ కుమార్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

(ప్రచార విభాగం సమాచారశాఖ అమరావతి సచివాలయం వారిచే జారీ చేయడమైనది)